# వ్యసనం

"ఇప్పుడేం చెయ్యాలి?"

గుండెల నిండా నిర్వేదంతో జైలు నుండి విడుదలైన పవన్‌కుమార్ ముందు నిల్చిన మొదటి ప్రశ్న. జైలుశిక్ష పూర్తైతందన్న సంతోష మేకోశానాలేదు. పెరిగిన గడ్డం....తరిగిన ఆత్మాభిమానం. పాత జైలులోంచి కొత్త జైలు కడుగు పెడుతున్నావన్నాయి.

జైలు ముందే కాస్సేపు నిలబడి....ఆకాశం అంచుల్ని పరీక్షించి నిట్టూర్చాడు. యాంత్రికంగా పార్కువైపు లాక్కెళ్ళాయి కాళ్ళు సిమెంటు బెంచి ఆహ్వానించింది చూపులు శూన్యంలోకి గుచ్చుకెళ్తున్నాయి....

'ఈ రోజు మన బాబు పుట్టిన రోజు.... త్వరగా వస్తారు కదూ!....' ఆఫీసుకు తయారై వెళ్తున్న పవన్‌కుమార్ భార్య శృతకీర్తి ఉదాసీనతను చదవ గలిగాడు. తప్పకుండా వస్తానని స్ట్రాంగ్ ప్రామిస్ చేశాడు.

శృతకీర్తి మొహంలో ఓ విద్యుత్కాంతి కన్పించి. వెంటనే మాయమైంది.

'రోజూ తొందరగా వస్తానని వాగ్దానం చెయ్యడం.... అదే రోజు వాగ్దాన భంగం చెయ్యడం మామూలై పోయింది, ఈరోజు

లాగైతే ఒప్పుకునేది లేదు....' శృతకీర్తి గొంతు జీరబోయింది బాధతో.

భార్య కలువ కన్నులలో నీరూరడంతో షాక్ తిన్నాడు,

'మా నాన్న మళ్ళీ పుట్టాడని బుజ్జిగాడికి ఆయన పేరే పెట్టాం. పుట్టిన రోజున ఇంట్లో లేకపోతే మా నాన్నా దండిస్తాడు....' చేతిగుడ్డతో శృతకీర్తి కళ్ళద్ది బుగ్గలమీద ముద్దుల ముద్రలు వేశాడు. శృతకీర్తి ఎద కరిగి జలపాతమైంది.

'తాగుడుకుబానిసై చచ్చిన మీనాన్నగారి పేరు వింటే నాకు చిరాకేస్తుంది....' అంది బుగ్గల తర్వాత పెదవుల నందిస్తూ. సర్వంమైమరచి తియ్యని అనుభూతికి లోనైంది. వెంటనే భర్త నుంచి తప్పించుకుంటూ 'అత్తయ్య వచ్చేట్టుంది.... ఇకచాలు....' అంది చెంపలు తుడుచుకుంటూ.

సాయంత్రం ఐదున్నరైంది. షరా మామూలే. పవన్‌కుమారింకా ఇంటి మొహం చూళ్ళేదు.

పొద్దుటి సుద్దులు గుర్తుకొచ్చి తప్పకుండా వస్తాడనుకుంది శృతకీర్తి. మరో గంట గడిచింది... బరువుగా.

'పొద్దున వాడాఫీసుకెళ్ళే ముందు గుర్తుచేశావా?' అడిగింది అత్తయ్య యశోదమ్మ బాబును ఆడిస్తూ.

'గుర్తు చేయడమేమిటత్తయ్యా ... గట్టి వాగ్దానం తీసుకున్నాను....'

పలుకరిస్తే బావురుమనే శృతకీర్తి కళ్ళను చూచి ఎందుక డిగానా అని బాధపడింది యశోదమ్మ.

పవన్‌కుమార్ ధోరణికి భయమేసింది యశోదమ్మకు. అతనికి

పదేళ్ళ వయసప్పుడు....

ఆరోజు పెరిగిన జీతాల బకాయలిచ్చారని పార్టీ చేసుకున్నా రట భర్త ఆఫీసులో అంతకు ముందున్న హాబీ అలవాటు తరహా కొచ్చింది. పూటుగా తాగి తూలుతూ వచ్చాడు. వరదకు కొట్టుకు పోతున్న గుడిసెలా. మర్నాటి నుంచి రోజూ ఏనుగెక్కి రావడమే ఎన్నిసార్లు వారించినా.... కోపానికొచ్చినా మాయమాటలు చెప్పి మనసు దోచేవాడే కాని అలవాటు దూరం కాలేదు.

రెండు సంవత్సరాలు గిరుక్కున్న తర్వాత....

ఓ రోజు కడుపు నొప్పితో మెలికలు తిరిగి పోతుంటే గుండెలు బాదుకుంటూ ఆస్పత్రికి తీసికెళ్ళారు. తాగుడు వల్ల లివర్ దెబ్బతిందన్నాడు డాక్టరు. ఇకనైనా మానకపోతే ప్రాణాపాయముందని చెప్పాడు, ఆ మాటలని చెవితో విని అచెవిలోంచి వదిలేశాడు. నాల్రోజులు గడవగానే మళ్ళీ మొదలైంది తందాన డాక్టరన్నంత పనీ జరిగింది. తాను పసుపు కుంకాలకు దూరమైంది.

కొడుక్కిలాంటి గాలి సోకవద్దని వేయి కళ్ళతో కనిపెట్టింది. పవన్‌కుమారు ముందెవరన్నా తాగుడు, జూదం, వ్యభిచారం గురించి మాట్లాడుతుంటే బరబరా లాక్కెళ్ళేదతన్ని విసుక్కుంటూ.

తన పూజాఫలం వల్ల పవన్‌కుమార్ ఉద్యోగం సంపాదించి ప్రయోజకుడయ్యాడు. ఉద్యోగం దొరగ్గానే శ్వేతకీర్తి జీవితం ముడిపడిందతస్తో.... అంతవరకు బాగానే ఉంది.

పెళ్ళి సందర్భంగా స్నేహితులకు బయట విడిగా పార్టీ ఇస్తానంటే స్వీటూ హాట్సులేననుకుంది రాత్రి పది గంటలకు.... అతడొచ్చిం తర్వాతగాని తెలీలేదు మందు పార్టీ అని. కొత్త కోడ

లింట్లో ఉన్న సంగతి గూడా మరిచి శివమెత్తిపోయింది. చెట్టంత కొడుకును. ఆ చెంపా ఈ చెంపా వాయించింది. ఆపర కాళిలా కన్పించింది.

'స్నేహితుల బలవంతమ్మీద ఒక్క పెగ్గే తాగా.... ఇక ముందు తాగనని ఒట్టు పెట్టుకున్నాడు.... చచ్చిన నాన్న మీద.

మర్నాడు ఆఫీసు. కొలీగ్స్‌కు పార్టీ ఇచ్చానని మళ్ళీ ఏనుగు మీదెక్కొచ్చాడు. అమ్మ కోపాన్ని కొస్తుందని.... తానే ఈ సంగతి ఆమెకు చెప్పి... ఈసారి తాగనని పాదాలు తాకి ప్రమాణం చేశాడు.

రెండ్రోజుల తర్వాత మళ్ళీ మొదలైంది, కాని అమ్మకు తెలీకుండా జాగ్రత్త పడ్డాడు. శృతకీర్తి ప్రసవానికి పుట్టింటికెళ్ళిం తర్వాత దుర్వ్యసనం పురివిప్పి ఆడింది.

రాత్రి తొమ్మిదైంది. శృతకీర్తి అంతరాంతరాళాల్లో భయం పొడసూపింది. బాబును నిద్రబుచ్చి.

'మీరు ఫోం చెయ్యండత్తయ్యా!' అంది వణికే స్వరంతో.

కొడుకు మీద కోపం తారాస్థాయికి చేరుకుంది యశోదమ్మకు. ఎక్కడో తప్ప తాగి ఏమూండలి కొంపలోనో తొంగుండుంటాడు వెధవ' అంది. మ కక్షటా లెగసిపెడ్తున్నాయి.
రోషం పొడుచుకొచ్చింది శృతకీర్తికి.

'ఎలాగూ తాగుతాడని మరో నేరం మోపడం బాగనిపించ లేదత్తయ్యా!' అంది కొంగుతో కళ్ళద్దుకుంటూ.'

'నీకు తెలీదమ్మా! నువ్వు పురిటికెళ్ళినప్పుడు ఆ సరదా గూడా తీర్చుకున్నాడమ్మా—' బావురుమంది యశోదమ్మ.

'అంటే....'

'ఓ రోజు తాగి పేకాటలో డబ్బు గెలిచాడట. గెలిచిన డబ్బు ఖర్చు చేసేందుకు...." ఇహ చెప్పలేక పోయింది.

శృతకీర్తి గుండెలలో రైలు పరుగెత్తింది. రోషం కరిగి కళ్ళ నుండి బయటికొచ్చింది. తలదించుకుంది.

ఎవరో తలుపు తడుతూంటే వెళ్ళి తీసింది.

వాసన గుప్పు మంది. తూలుతూ తప్పటడుగులు. వేస్తూ లోపలికొచ్చాడు. పవన్‌కుమార్. గాలికి ఊగుతున్న చెట్టులా కన్పించాడు నిలబడితే. ఓ వెకిలి నవ్వు నవ్వి....

'మన బాబు పుట్టినరోజుకు మా ఫ్రెండ్సుకు పార్టీ ఇచ్చాను.... అంటూ శృతికీర్తి వైపు చూచాడు. కళ్ళలో కళ్ళు కలిపే ప్రయత్నం విఫలమైంది. ఫుల్ బాటిల్ ఊపుకుంటూ లోపలికెళ్ళ బోయాడు.

ఆకాశం కూలి శృతకీర్తి మీద పడింది. మస్తిష్కంలో సప్త సముద్రాలొకేసారి పొంగికుంగినాయి.

'పశువుకో దెబ్బ మనిషికో మాట.... బాబు పుట్టినరోజని తెలిసుండి గూడా....ఛీ సిగ్గులేదూ?' అసహ్యంచుకుంది.

వెనక్కు తిరిగి తుపుక్కున ఉమ్మేసాడు.

'ఏ జన్మలో ఏం పాపం చేశామో .. మా ఉసురుభోసుకున్నావు గదరా!....' అరిచింది యశోదమ్మ

'నీకేం బుట్టిందే ముసలిముండా....' బండబూతుల పారాయణంలో అత్తా కోడళ్ళు కొట్టుకుపోయారు.

''అష్టవ్యసనాలకు మారురూపం మీరే... తాగుడుకు తోడు

జాదం. వ్యభిచారం... మీరు మనుషులా.... పశువ్వా?' ఏమం టుందో తనకే తెలీడంలేదు శృతకీర్తికి

'దౌర్భాగ్యపు ముండా....' బండబూతుల స్థాయి పెరిగింది. ఫుల్‌భాటిల్ టేబుల్‌కు కొట్టి శృతకీర్తి కడుపులో పొడిచాడు

'అమ్మా...' పడిపోయింది శృతకీర్తి కొట్టుకుంటుంది కాళ్ళూ, చేతులు.

'ఎంత పంజేశావురా రాక్షసుడా...' పరుగెత్తుకొచ్చింది యశోదమ్మ. శృతకీర్తి కడుపులోంచి బయటికొచ్చి యశోదమ్మ కడుపులోకి దిగబడింది అడుగు ఊడిన సీసా

'భగవాన్....' అంటూ పడిపోయింది.

తలకోసిన మేకల్లా రెండు శరీరాలు కొట్టుకుని కాస్సేపటికి కదలకుండా పడున్నాయి.

*　　　*　　　*

కల్లు మామానండోయ్ బాబూ, కళ్ళు తెరవండోయ్!' గేయ మాలికను కర్ణపేయంగా వినిపిస్తుంది పార్కు రేడియో.

నాలుగు సంవత్సరాలు నాలుగ్గోడల మధ్యన గడిపిన పవన్‌కుమార్ దృష్టి మీద పరుగెత్తుతున్న వాహనాలవైపు మళ్ళింది. తిరిగి కబుర్లు చెప్పుకుంటూ పార్కులోకి వస్తూపోతున్న జంటల వైపు మరలింది

'శెనక్కాయ బాబయ్యా....' అంటూ శెనక్కాయల బుట్ట చూపించాడు ఎనిమిదేళ్ళ కుర్రాడు, ఏదో గుర్తుకొచ్చింది, పవన్‌కుమార్ మొహమ్మీద ఆశారేఖ మెరిసింది, పరుగులాంటి నడకతో అవాధ శరణాలయం వైపు దారి తీశాయి కాళ్ళు (ప్రభ 5-9-89)